AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
www.aksharatoday.in

అధికారుల నిర్లక్ష్యం..
రైతులకు నష్టం..

2

3

కొనసాగుతున్న ప్రచారం

శ్రీరాంపూర్‌లో ప్రజాబాట

అక్షరటుడే, బాల్కొండ: మండలంలోని శ్రీరాంపూర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారులు ప్రజాబాట చేపట్టారు. సర్పంచ్ పద్మ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విలాస్, సబ్ ఇంజినీర్ మహేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యుత్ శాఖ ఏఈ, ఈఈ, లైన్‌మన్ కంచెట్టి, లైన్ ఇన్‌స్పెక్టర్ షకీల్, నర్సయ్య పాల్గొన్నారు.

ఎన్నికలంటే మైక్‌లలో ప్రచారం.. గోడల మీద రాతలు.. పెద్ద పెద్ద బ్యానర్లు ఉండేవి. అయితే ప్రస్తుతం కాలం మారింది. అంతా స్మార్ట్‌ఫోన్ మయం అయిపోయింది. పంచాయతీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు సోషల్ మీడియాలో ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు సామాజిక మాధ్యమాల ద్వారా క్యాంపెయినింగ్ చేస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి మరి ప్రచారం చేస్తున్నారు. ప్రత్యేకంగా పాటలు, వీడియోలు, రీల్స్‌తో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. - అక్షరటుడే, కామారెడ్డి

'స్మార్ట్'గా ప్రచారం..

- మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల జోరు
- వీడియోలు, రీల్స్‌తో హంగామా
- సోషల్ మీడియా వేదికగా ఓట్ల కోసం వేట
- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. వార్డుల్లో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. వాటిని షేర్ చేయడానికి సోషల్ మీడియాను వాడుకుంటున్నారు. వార్డు ప్రచారానికి వెళ్లినప్పుడు అందుబాటులో లేని వారు సోషల్ మీడియాలో అభ్యర్థుల ప్రచారాన్ని ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం ఏ సమాచారమైనా క్షణాల్లో సోషల్ మీడియాలో దర్శనమిస్తోంది. దాంతో ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారానికి ప్రధానంగా సోషల్ మీడియానే వేదికగా మార్చుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర వేదికల ద్వారా ప్రచారం చేస్తున్నారు.

ప్రత్యేక టీంలు ఏర్పాటు

సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలంటే ఒక్కరితో అయ్యే పని కాదు. అందుకు ఒక ఫొటోగ్రాఫర్, ఒక వీడియో గ్రాఫర్, సోషల్ మీడియాలో పోస్టులు చేయడానికి మరొక ఇద్దరిని ఇలా ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రతి అభ్యర్థి వెంట ఈ టీం ఉండాల్సిందే. అభ్యర్థి ప్రచారానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీసి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడమే వీరి పని.

విమర్శల జోలికి పోకుండా..

గతంలో నాయకులు విమర్శలు, ప్రతి విమర్శలు చేసేవారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో విమర్శల జోలికి వెళ్లడం లేదు. తామ ప్రచారానికి సంబంధించిన వీడియోలు, రీల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. తమ ప్రచారానికి పాటలు జోడించి షేర్ చేస్తున్నారు. తమ ప్రచారాన్ని ప్రమోట్ చేసుకోవడానికే మొగ్గు చూపుతున్నారు. విమర్శలు చేయడంతో నెగెటివిటీ పెరిగి పోతుందని భావిస్తున్నారు.

ప్రతి ఒక్కరి చేతిలో ఫోన్

గతంలో చదువుకున్న వారు మాత్రమే సోషల్ మీడియాను వినియోగించేవారు. ప్రస్తుతం చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ వాట్సాప్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వాడుతున్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు సామాజిక మాధ్యమాలను ప్రచార వేదికలుగా మలుచుకుంటున్నారు. గతంలో ముఖ్య నాయకులకు సంబంధించిన కార్యక్రమాల కవరేజీకి మాత్రమే సోషల్ మీడియాలో లైవ్ అప్ డేట్ ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం అందరూ అభ్యర్థులు తమ ప్రచారాన్ని లైవ్ ఇస్తున్నారు. అంతేగాకుండా ఆయా ఫొటోలు, వీడియాలను తమ వార్డులు, కాలనీల గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. ప్రధాన మీడియా ద్వారా ప్రచారాన్ని ఎన్నికల ఖర్చు కింద చూపించాల్సి వస్తుండడంతో సోషల్ మీడియానే ఎక్కువగా నమ్ముకున్నారు.

కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా ఎన్నికల సమన్వయకర్తలు వీరే..

అక్షరటుడే, నిజామాబాద్‌సిటీ: మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఎలాగైనా అత్యధిక కార్పొరేషన్, మున్సిపల్ పీఠాలను దక్కించుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తోంది. పార్టీ అభ్యర్థులను గెలుపించుకునేందుకు నేతలందరినీ సమన్వయం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆయా జిల్లాల్లోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు సమన్వయ కర్తలను నియమించింది. కాగా.. నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మున్సిపాలిటీలకు కో-ఆర్డినేటర్లను నియమిస్తూ టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి పలువురు ముఖ్య నేతలను సమన్వయకర్తలుగా నియమించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో టి.జీవన్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, బల్మూరి వెంకట్, ఈరవత్రి అనిల్‌ను నియమించారు. అలాగే ఆర్మూర్‌కు సముద్రాల వేణుగోపాల చారి, భీమ్‌గల్‌కు గాలి అనిల్ కుమార్, బోధన్‌కు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఇక కామారెడ్డికి షబ్బీర్‌అలీ, నేరెళ్ల శారద, బాన్సువాడకు సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డికి ఎం.వేణుగౌడ్, బిచ్కుందకు పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్‌ను నియమించారు.

మేయర్ పీఠం బీజేపీదే..: ఎంపీ అర్వింద్

అక్షరటుడే, ఇందూరు: నిజామాబాద్ మేయర్ పీఠం బీజేపీదేనని ఎంపీ అర్వింద్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5వ డివిజన్ పరిధిలోని ఆర్యనగర్, బోర్గాం(పి) ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించారు. బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి యాదాల నరేష్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గతంలో కొద్దిలో మేయర్ పీఠం చేజారిందన్నారు. తన సహకారంతో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా నగరాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో కొట్లాడి మరీ నిధులు సమీకరిస్తున్నారన్నారు. దీంట్లో భాగంగానే డివిజన్‌కు రూ.కోటి వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించాలన్నారు. నగరంలో అర్బన్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతి డివిజన్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని ఎంపీ పేర్కొన్నారు. నగరంలో ఎక్కువ సంఖ్యలో బీజేపీ కార్పొరేటర్లను గెలిపించుకుంటే మేయర్ పీఠం కైవసం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

అక్షరటుడే, ఇందూరు : మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో గురువారం కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లో వీసీ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈవో సాయన్న, డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.. ట్రాఫిక్ ఆంక్షలు

అక్షరటుడే, నిజామాబాద్ క్రైం : సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ సందర్భంగా నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బర్దిపూర్ గ్రామ శివారులోని కేశాపూర్ రోడ్డులో సీఎం సభ జరుగనుంది. శుక్రవారం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 4.00 గంటల వరకు వాహనదారులు కింది ట్రాఫిక్ సూచనలను పాటించాలని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఆర్మూర్, జక్రాన్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ, ఇందల్‌వాయి, డిచ్‌పల్లి వైపు నుంచి సభకు వచ్చే వాహనాలు ఎన్‌హెచ్-44 రోడ్డు మీదుగా డిచ్‌పల్లి, ధర్మారం, నడిపల్లి, ఎంఎన్ఆర్ గెస్ట్ హౌస్ వద్ద యూటర్న్ తీసుకుని, కొత్తగా నిర్మిస్తున్న నారాయణ కాలేజ్ పార్కింగ్ ప్రాంతానికి చేరుకోవాలి. దాస్‌నగర్, మాణిక్‌బండార్, అమ్రాద్, ఒడ్యాట్‌పల్లి, కేశాపూర్ మీదుగా త్రిమూర్తి కోల్డ్ స్టోరేజ్ సమీపంలోని పార్కింగ్ ప్రాంతాలకు చేరుకోవాల్సి ఉంటుంది. అర్సపల్లి జంక్షన్, అర్సపల్లి రైల్వేగేట్, కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ ఐడీహోసీ, కంఠేశ్వర్ బైపాస్, మాధవ నగర్ బైపాస్, కేశాపూర్ కమాన్ మీదుగా సుధీర్ రెడ్డి కాలేజ్ పార్కింగ్ ప్రాంతానికి చేరుకోవాలి. వర్ని ఎక్స్ రోడ్, ఆర్ఆర్ ఎక్స్‌రోడ్, పులాంగ్ జంక్షన్, రుక్మిణి చాంబర్, పాంగ్రా, బోర్గాం (పి) బ్రిడ్జి, మాధవనగర్ రైల్వే గేట్, కేశాపూర్ కమాన్ మీదుగా సుధీర్ రెడ్డి కాలేజ్ పార్కింగ్ ప్రాంతానికి చేరుకోవాలి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ వైపులకు వెళ్లే వాహనాలకు సాధారణ రహదారులలో ఎటువంటి మార్పులు ఉండవని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సూచనలను పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

బీజేపీ గెలవడంలో బీజేవైఎం కీలకపాత్ర పోషించాలి

అక్షరటుడే, ఇందూరు: నగరపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు బీజేవైఎం కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేవైఎం కార్యకర్తలు, యువత క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలన్నారు. యువత ఓట్లు వేసేలా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా బీజేపీ విజయానికి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమంద్ విజయ్ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్నాటి కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ గౌడ్, శ్రీధర్ గౌడ్, ఐటీసీ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ : నగర కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ సమక్షంలో.. రామర్తి గోపి ఆధ్వర్యంలో 7వ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ.. రెండున్నరేళ్లుగా 7వ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా రామర్తి గోపి కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. 7వ డివిజన్‌లో రామర్తి గోపి నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో 7వ డివిజన్ బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌ఛార్జి పురం శెట్టి నంద కిషోర్, బీజేపీ సీనియర్ నాయకుడు బంటు రామ్ కుమార్, బీజేపీ బూత్ అధ్యక్షులు వంకాయల నరేష్, కనకరాజు, బీజేపీ కార్యకర్తలు నవీన్, ఉదయ్, రామ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి: ఎమ్మెల్యే

అక్షరటుడే, బోధన్ : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బోధన్ పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో బోధన్ మున్సిపాలిటీ తీవ్రంగా వెనుకబడి పోయిందని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే బోధన్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్యుత్, పట్టణ శోభ వంటి అంశాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ చిల్క గోపాల్

అక్షరటుడే, ముప్కాల్: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు చిల్క గోపాల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చిల్క గోపాల్‌తో పాటు పద్మ శాలి సంఘానికి చెందిన పెద్దలు, సంఘ సభ్యులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్య క్రమాలపై విశ్వాసంతోనే తాము పార్టీలో చేరుతున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ముప్కాల్ పద్మశాలి సంఘం పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమ్ముల శ్రీనివాస్‌తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గగ్గుపల్లిలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

అక్షరటుడే, ఆర్మూర్: ఆలూర్ మండలం గగ్గుపల్లి గ్రామంలో జల్ జీవన్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ కొండి గంగాధర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 30 రోజుల పాటు కొనసాగుతుందని, గ్రామంలోని మహిళలు, యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తి చేసిన వారికి 50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లు అందించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ మాదరి ఆకాష్, గ్రామ సంఘం అధ్యక్షురాలు రాస శోభ, జల్ జీవన్-ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ జిల్లా కో-ఆర్డినేట ర్ వెంకటలక్ష్మి, మండల ట్రైనర్ వాణి, విజయ, కుట్టు శిక్షణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

34వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

అక్షరటుడే, ఇందూరు: తనను గెలిపిస్తే 34వ డివిజన్‌ను నగరంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థిని గీతా అర్జున్ రాథోడ్ అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్‌లోని పలు కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా సేవచేస్తూ వారికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీల్లో ప్రజలతో మాట్లాడారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. డివిజన్‌లోని అనేక కాలనీలో రోడ్లు, డ్రెయినేజీల అవసరం ఉందని.. ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తామని ఆమె పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో రూ.కోట్ల నిధులతో నగరాభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపినందుకు ఇద్దరికి జైలు

అక్షరటుడే, మెండోరా: మద్యం సేవించి వాహనం నడిపిన ఘటనలో ఇద్దరికి నాయస్థానం జైలు శిక్ష విధించింది. మెండోరా గ్రామానికి చెందిన బేగరి, నిర్మల్ జిల్లాకు చెందిన బాలకిషన్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో పోలీసులు వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. జడ్జి వీరిద్దరికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించారని ఎస్సై సుహాసిని తెలిపారు.

రైతులకు నష్టం..

మొక్కజొన్న పంటలో గడ్డిని తొలగించేందుకు గడ్డిమందు వేస్తే మొక్కజొన్న పంటే పూర్తిగా నాశమైంది. మరోవైపు నకిలీ జొన్న విత్తనాలు కారణంగా రైతులు రూ.వేలల్లో నష్టపోయారు. ఈ రెండు ఘటనలు జరిగి నెలలైనా వ్యవసాయాధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదు. అధికారులు రిపోర్టు ఇచ్చి తమకు నష్టపరిహారం లభించేలా చూస్తారని రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

– అక్షరటుడే, గాంధారి

- గడ్డిమందుతో మొక్కజొన్న పంట నాశనం
- 15 నెలలైనా రాని శాంపిల్ రిపోర్ట్
- మరోవైపు నకిలీ జొన్నవిత్తనాలతో రైతుల కుదేలు
- నష్టపరిహారం కోసం ఎదురుచూపులు

గాంధారి మండలంలో గడ్డి మందుల వాడకంతో మొక్కజొన్న రైతులు నష్ట పోయారు. అలాగే నకిలీ జొన్నవిత్తనాల కారణంగా రైతులు కుదేలయ్యారు. చద్మల్ తండాకు ఇద్దరు రైతులు 15 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు గడ్డి మందు వాడగా పంట పూర్తిగా నాశనమైంది. ఈ ఘటన జరిగి 15 నెలలు గడిచినా శాస్త్రవేత్తలు సేక రించిన శాంపిల్‌స్‌కు సంబంధించిన రిపోర్టు ఇంకా అందలేదని రైతులు వాపోతున్నారు.

జొన్నచేనుకు అపార నష్టం..

మండలంలోని గొల్లడితండాలో జొన్న పంట సాగు చేసిన రైతులు కూడా నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రాక నష్టపోతున్నారు. శాస్త్రవేత్తలు, జిల్లా-మండల వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి శాంపిల్స్ తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన నివేదిక ఇవ్వలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జొన్న రైతులను ఆదుకోవాలి..

గాంధారి మండలంలోని గొల్లడితండా గ్రామంలో పదె కరాల్లో జొన్నపంట వేశా. అయితే రెండురకాల విత్తనా లు వాడగా.. ఒకరకం విత్త నాలతో పంట వచ్చినప్పటికీ మరో రకం విత్తనాలు నకిలీవి కావాడంతో పెట్టుబడి, విత్తన ఖర్చు పూర్తిగా నష్టపోయాను. ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇచ్చాను. సమస్యను పరిష్కరించి ఆదుకోవాలి.

– వసంతరావు, రైతు

ఇప్పటికీ శాంపిల్ రిపోర్ట్ రాలేదు

చద్మల్‌తండాలో ఐదెకరాల్లో మొక్కజొన్న వేశాను. అలాగే మరోరైతు బాల్‌సింగ్ పదెకరాల్లో పంట సాగు చేశాడు. మొక్కజొ న్నలో గడ్డిని తొలగించేందుకు గడ్డిమందు కొట్టగా మొత్తం పంటే నాశనమైంది. ఈ విషయమై వ్య వసాయాధికారులకు సమాచారం అందిస్తే పదిహేను నెలల క్రితం శాంపిళ్లు తీసుకెళ్లారు. ఇప్పటివరకు రిపోర్ట్ లేదు. నష్టప రిహారం అందలేదు. దీనిపై అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

- శ్రావణ్, రైతు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా..

గడ్డి మందు ఘటనకు సంబంధించిన శాంపిల్ రిపోర్టు ఇంకా అందలేదు. వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్తాను. ప్రస్తుతం జొన్న పంట నష్టాలపై సర్వే నిర్వహించి, రైతుల వివరాలతో నివేదిక తయారు చేస్తున్నాం. పూర్తివివరా లు త్వరలోనే వస్తాయి. పరిహారం కోసం నివేదిక పంపుతాం.

– రాజలింగం, ఏవో

మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ

అక్షరటుడే, ఆర్మూర్: ఆలూర్ మండలంలోని గుత్ప గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఎన్ఆర్ఈ జీఎస్ కింద మంజూరైన రూ.10 లక్షల నిధులతో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ కొండ్ర కమల దశరథ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ మహిళల కోసం ప్రత్యేక భవనం నిర్మించడం గ్రామాభివృద్ధిలో కీలక అడుగని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్నరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రానా తరుణం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

అక్షరటుడే, ఇందూరు: ప్రజలతో మమేకమై డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని 41వ డివిజన్ బీజేపీ అభ్యర్థి బార్గుల ఇందిర వినోద్ అన్నారు. ఈ మేరకు ఆయా కాలనీల్లో గురువారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. తనను కార్పొరేటర్‌గా గెలిపిస్తే డివిజన్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రజల వెంటే ఉంటామని అభ్యర్థిని బార్గుల ఇందిర వినోద్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలోనే సమగ్ర అభివృద్ధి సా ధ్యమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలు నగర అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా పారిశుధ్యం, అమృత్ పథకం ద్వారా తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థల అభివృద్ధి జరుగుతోందన్నారు. 41వ డివిజ న్‌లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామని ఇందిర వినోద్ అన్నారు.

కార్పొరేటర్‌గా గెలిపిస్తే ఎల్లవేళలా ప్రజల వెంటే ఉంటా..

అక్షరటుడే, ఇందూరు: తనను కార్పొరేటర్‌గా గెలిపిస్తే ఎల్లవేళలా ప్రజల మధ్యే ఉంటూ 8వ డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి మఠం పవన్ అన్నారు. ఈ మేరకు గురువారం కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వ హించారు. ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సహకారంతో డివిజన్‌కు అధిక నిధులు తీసుకొస్తామని అభ్యర్థి మఠం పవన్ అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని.. ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం అయ్యేవరకు పోరాడతామని ఆయన పేర్కొన్నారు. కారక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్

అక్షరటుడే, గాంధారి: మండలంలోని గౌరారం, గండివేట్ గ్రామాల ప్రభుత్వ హైస్కూళ్లలో గురువారం ఇంటర్ అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని సూచించారు. నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రభుత్వ పథకాల ద్వారా స్కాలర్‌షిప్‌లు లభిస్తా యని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్.లక్ష్మణ్, సంబాజీ, మమత పాల్గొన్నారు.

'రైతు భరోసా' నిధులు విడుదల చేయాలి

అక్షరటుడే, ఆర్మూర్: ప్ర భుత్వం తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని బీ ఆర్ఎస్ సీనియర్ నాయకుడు అల్లూరి గంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు ఏడాదికి ఎకరాకు రూ.12 వేల సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, రెండేళ్లలో ఒక్కసారి మాత్రమే ఎకరాకు రూ.6 వేలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. నల్గొండ సభలో సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతు భరోసా డబ్బులు ఇస్తామని చెప్పడం తెలంగాణ రైతులను మరోసారి మోసం చేయడమే నని ఆయన విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల కు రైతు భరోసాకు ఏమి సంబంధమో అర్థం కావడం లేదని, మున్సిపాలిటీల్లో రైతులు పది శాతం కూడా ఉండరని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే రైతుల కోసమేనని స్పష్టం చేశారు. కాబట్టి ప్రభు త్వం ఎలాంటి ఆలస్యం చేయకుండా గ్రామీణ రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే చెల్లించా లని ఆయన డిమాండ్ చేశారు.

కార్పొరేటర్‌గా మరోసారి అవకాశమివ్వండి

అక్షరటుడే, ఇందూరు : కార్పొరేటర్‌గా తనకు మరోసారి అవకాశమిస్తే 6వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని శివలింగారి ఉమారాణి అన్నారు. ఈ మేరకు వినాయక్‌నగర్ లో గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ఎన్నో అభివృ ద్ధి పనులు చేపట్టామని వివరించారు. మరోసారి అవకాశం ఇస్తే మరిన్ని పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శివలింగారి ఉమారాణి మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో నగరానికి రూ.కోట్లల్లో నిధులు వచ్చాయన్నారు. ఆయా డివిజన్లలో పదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయ ని వివరించారు.

హంగర్గా ఫారంలో పశువైద్య శిబిరం

అక్షరటుడే, కోటగిరి: పోతంగల్ మండలం హంగర్గా ఫారంలో గురువార పశువైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ, నిజామాబాద్ లయన్స్ ఇంట ర్నేషనల్ జిల్లా 320D ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పశువులకు డీవార్మింగ్, స్కిన్ ప్రాబ్లమ్స్, గర్భకోశ వ్యాధులు, తిమ్మిర్లు, పొదుగు వాపు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం కోరుట్ల ఫ్యాకల్టీస్ డాక్టర్ నాగరాజు, వైద్యులు గో పాలకృష్ణ, అరుణ, ఫణీంద్ర, జయశ్రీ, రవి కుమార్, మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేష్, వైద్యులు హనుమంత్ రెడ్డి, కిరణ్ దేశ్ పాండే, గోపాల మిత్ర రియాజ్ అహ్మద్, సర్పంచ్ రాజియా బేగం, ఉపస ర్పంచ్ పాషా, మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి: పైడి ఎల్లారెడ్డి

అక్షరటుడే, ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ పెద్దపీట వేస్తోందన్నారు. అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ఎల్లారెడ్డిలో 12 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారరు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10వ వార్డు అభివృద్ధే ధ్యేయం..

అక్షరటుడే, కామారెడ్డి: కౌన్సిలర్‌గా పోటీచేస్తున్న తనకు వార్డు అభివృద్ధే ధ్యేయమని కామారెడ్డి పట్టణంలోని 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం కళావతి రమేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఆయా సంఘాల ప్రతినిధులతో మాట్లాడారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఆరోగ్య సమస్యలపై ఆరా తీస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ.. వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తానన్నారు. వార్డు సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలో ఉన్నందున వార్డుకు ప్రత్యేక నిధులు తీసుకువస్తానని నీలం కళావతి రమేష్ తెలిపారు.

ఎంపీ అర్వింద్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

అక్షరటుడే, ఇందూరు : ఎన్నికల వేళ బీజేపీలో చేరికలు కొనసాగుతున్నాయి.. ఎంపీ అర్వింద్ ఆధ్వర్యంలో పలువురు నేతలు, కార్యకర్తలు కాషాయదళంలో చేరారు. పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్త రాజ్ గణేష్ సుమారు 300మందితో కలిసి గురువారం ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ మాట్లాడుతూ.. పార్టీ విస్తరణ కోసం రాజ్ గణేష్ గతంలో విశేషంగా కృషి చేశారన్నారు. తిరిగి పార్టీలోకి వచ్చిన ఆయన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్బన్‌లో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించుకునే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎన్నికల ఇన్‌ఛార్జి ఎన్‌పీఎస్ఎస్ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించండి..

అక్షరటుడే, ఇందూరు : 'బీజేపీ అభ్యర్థులను గెలిపించండి.. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం' అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ మేరకు నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో బీజేపీ అభ్యర్థులు ఎర్రం సుధీర్, న్యాలం రాజు, బూర్గుల ఇందిర వినోద్‌లకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆయన వాకర్స్‌తో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ పాలనలో అనేకమంది పేదలు, రైతులకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక ప్రజాహిత పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు ఉచిత వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. నగర అభివృద్ధిలో భాగంగా రహదారులు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య కార్యక్రమాలు, విద్యుత్ సరఫరా మెరుగుదల వంటి అంశాల్లో బీజేపీ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ధన్‌పాల్ చెప్పారు.

తనను గెలిపిస్తే 25వ డివిజన్ ప్రజలకు వెన్నంటి ఉంటా..

అక్షరటుడే, ఇందూరు: తనను గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని 25 డివిజన్ బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి చింతకాయల రాజేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయా కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.నగరంలో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో నగరం అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ క్రమంలోనే డివిజన్‌లో వారి మద్దతుతో అభివృద్ధి చేసే అవకాశం తనకు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కాలనీల్లో ప్రతిఒక్కరినీ పలకరిస్తూ ముందుకు వెళ్లారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేటర్‌గా తనను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని రాజేందర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతి ఒక్క సమస్యను తన సమస్యగా భావిస్తూ పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తనను గెలిపించాలని కోరారు.

ఆశీర్వదించండి.. డివిజన్‌ను అభివృద్ధి చేస్తా.. : రాఘవేందర్

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో నగరంలోని 44 డివిజన్ బీజేపీ అభ్యర్థి బట్టు రాఘవేందర్ ప్రచారం నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ఇంటింటికి తిరుగుతూ తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. అనుచరులతో కలిసి ఇంటింటికి తిరిగి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే.. డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్‌లోని ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనులు చేసి పెడతానని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్రం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ఓటర్లకు చెబుతున్నారు. మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. ఆయనతో పాటు పెద్ద ఎత్తున అనుచరులు ఆయా కాలనీల్లో ప్రచారంలో పాల్గొన్నారు.

అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించండి..

అక్షరటుడే, ఎల్లారెడ్డి: అధికార పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాభివృద్ధి వేగంగా జరుగుతుందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. ఈ మేరకు బిచ్కుంద మున్సిపాలిటీలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం వంటి పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. అలాగే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగిస్తోందన్నారు. అధికార పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటే బిచ్కుంద పట్టణం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని.. సరైన నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

బీజేపీ ఆధ్వర్యంలో 48వ డివిజన్‌ను అభివృద్ధి చేసి చూపిస్తాం

అక్షరటుడే, ఇందూరు : బీజేపీ ఆధ్వర్యంలో 48వ డివిజన్‌ను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ అభ్యర్థిని సామల ప్రసన్న సత్యపాల్ అన్నారు. ఈ మేరకు గురువారం జెండాగల్లీ, కోటగల్లీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సహకారంతో డివిజన్ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తామని తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి బీజేపీ నేతలు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కార్పొరేటర్‌గా గెలిపిస్తే డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఉన్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే ప్రజాసేవకు పూర్తిగా అంకితమవుతానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తానన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో ప్రజలకు విస్తృత లబ్ధి చేకూరుతోందని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు పక్కా ఇళ్లు, ఉజ్వల యోజన కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందుతున్నాయని చెప్పారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, డివిజన్‌లో విజయం సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

24వ డివిజన్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం : అభ్యర్థిని భవాని బింగి రాకేష్

అక్షరటుడే, నిజామాబాద్ అర్బన్: నగరంలోని 24వ డివిజన్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం అని ఆ పార్టీ అభ్యర్థిని భవాని బింగి రాకేష్ ధీమా వ్యక్తం చేశారు. తనను కార్పొరేటర్‌గా గెలిపిస్తే 24వ డివిజన్‌లో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు కానుక అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు గాయత్రినగర్‌లో గురువారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో నగరంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి ఇంట్లో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలయ్యాయని వివరించారు. తనను గెలిపిస్తే డివిజన్‌లో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు సొంతంగా రూ. 5వేలు అందజేస్తానన్నారు. పెళ్లి చేసుకునే ప్రతి యువతికి రూ.5వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. వెన్నంటి ఉండి కష్టసుఖాల్లో పాలు పంచుకునేవారినే డివిజన్‌కు కార్పొరేటర్‌గా గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనుక్షణం పేదలకు అండగా ఉంటానని.. డివిజన్‌కు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని ప్రజలకు వివరించారు.

23వ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తాం

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ : ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా సహకారంతో 23వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిని మేకల విజయ మల్లేష్ యాదవ్ తెలిపారు. వినాయక్‌నగర్ పరిధిలోని యాదగిరి బాగ్ ప్రాంతంలో ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ ఆధ్వర్యంలోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా పారిశుధ్య మెరుగుదల, అమృత్ పథకం ద్వారా తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థల అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. 23వ డివిజన్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆమె సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తామని మేకల విజయ మల్లేష్ యాదవ్ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థినిని ఆశీర్వదించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

28వ డివిజన్‌లో సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం

అక్షరటుడే, ఇందూరు : నగరంలోని 28వ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిని మల్కాయి సమత మహేందర్ అన్నారు. ఈ మేరకు ఖిల్లా ప్రాంతంలోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. 28వ డివిజన్‌లో మౌలిక వసతుల కొరత తీవ్రంగా వేధిస్తోందని సమత మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా తాను గెలిస్తే ముందుగా కాలనీల్లో డ్రెయినేజీ పనులను పూర్తిచేస్తామని.. అలాగే ఇంటింటికీ తాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సహకారంతో డివిజన్‌కు అధిక నిధులు తీసుకొస్తామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని.. ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కారక్రమంలో బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

24వ డివిజన్ అభివృద్ధి బాధ్యత మాదే..

అక్షరటుడే, ఇందూరు: తనను గెలిపిస్తే 24వ డివిజన్ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని బీజేపీ అభ్యర్థిని ఇప్పకాయల సుమిత్ర దేవి కిషోర్ అన్నారు. ఈ మేరకు నగరంలోని గాయత్రి నగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సహకారంతో డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంటామని, డివిజన్‌లోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకులను ఎన్నుకుంటే భవిష్యత్తులో డివిజన్ అభివృద్ధి జరుగుతుందని ఆమె అన్నారు. 24వ డివిజన్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తామని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

47వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

అక్షరటుడే, నిజామాబాద్ అర్బన్ : నగరంలోని 47వ డివిజన్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేలా నిరంతరం కృషి చేస్తానని బీజేపీ అభ్యర్థి దుద్దిళ్ల గిరిబాబు అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఆధ్వర్యంలోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత పథకాలు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా పారిశుధ్య మెరుగుదల, అమృత్ పథకం ద్వారా తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థల అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. 47వ డివిజన్‌లో ప్రాథమిక సదుపాయాల మెరుగుదలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి, తనను గెలిపించాలని అభ్యర్థించారు.

గెలిపించండి.. వెన్నంటే ఉండి అభివృద్ధి చేస్తా

అక్షరటుడే, ఇందూరు: తనపై నమ్మకం ఉంచి గెలిపిస్తే 7వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి బగ్గలి అజయ్ అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని బగ్గలి అజయ్ అన్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో కలియ దిరిగారు. ప్రజలతో మాట్లాడుతూ.. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కాలనీల్లోని ఆయా సమస్యలను నోట్ చేసుకుని గెలిచిన తర్వాత ముందుగా ఆ పనులనే చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బగ్గలి అజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వపాలనలోనే నగరానికి రూ.కోట్లల్లో నిధులు వచ్చాయన్నారు. ఆయా డివిజన్లలో పదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. మిగిలిపోయిన పనులన్నింటిని తాను గెలిస్తే పూర్తి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

52వ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తాం

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ : నగరంలోని 52వ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తామని బీజేపీ అభ్యర్థి కోరడి కిరణ్ అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. తనను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే డివిజన్‌లోని ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పాటు పడతానన్నారు. ప్రభుత్వంతో కొట్లాడైనా నిధులు తీసుకొచ్చి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. నగరంలో ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆధ్వర్యంలో డివిజన్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తానన్నారు. డివిజన్‌లోని అనేక ప్రాంతాల్లో సమస్యలున్నాయని.. గెలిచిన తర్వాత ప్రజలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.